మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


**శుభాకాంక్షలు**

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.

- దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ, తెలంగాణ పబ్లికేషన్స్

**సెలవు**

దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం (12-11-2023) మా కార్యాలయానికి సెలవు. కావున సోమవారం (13-11-2023) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం (14-11-2023).

-ఎడిటర్


ఆదివారం SUNDAY 12.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+16/12 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14 +4+16/12 + 32 Pages Sunday supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 158 ‖ వెల (Price) రూ.8.00 | దీపావళి

ఆదివారం, సూర్యోదయం: 6-19, సూర్యాస్తమయం: 5-41. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి పగలు 2-45 వరకు. నక్షత్రం: స్వాతి రాత్రి 2-51. వర్జ్యం: ఉదయం 7-38 నుంచి ఉదయం 9-19 వరకు. రాహు కాలం: సాయంత్రం 4-14 నుంచి సాయంత్రం 5-39 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-09 నుంచి సాయంత్రం 5-54 వరకు. అమృత కాలం: సాయంత్రం 5-39 నుంచి రాత్రి 7-19 వరకు. నరక చతుర్దశి, ధనలక్ష్మీ పూజ, కేదార గౌరీ వ్రతం

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అక్కర్లేదు!



కేసీఆర్ చెప్పే నీళ్లు, నిధులు, నియామకాలు అనేది ఒక బీఆర్ఎస్ పొలిటికల్ పార్టీ ఎజెండా. ప్రజలెప్పుడూ నీళ్లు, నిధులు, నియామకాల గురించి ఆలోచన చేయలె. సీమాంధ్ర పాలకులు నీళ్లియ్యలేదా? నాగార్జునసాగర్, కోయిల్‌సాగర్, శ్రీశైలం, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి.. ఈ రోజున్న ప్రాణహిత చేవెళ్ల, అర్ధంతరంగా ఆగిపోయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలుగూడా అప్పుడే మొదలైనయ్ గదా? హైదరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించిన్రు గదా? కాస్త ఎనుకో ముందో ఎప్పటికప్పుడు నియామకాలు జరుగుతూనే వచ్చినయ్.

వాటికోసమైతే తెలంగాణ అవసరం లేదు.

-టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

సీమాంధ్ర పాలకులు నీళ్లియ్యలేదా?


హైదరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించిన్రు!

కాస్త ఎనుకో ముందో ఎప్పటికప్పుడు నియామకాలు జరుగుతూనే వచ్చినయ్.

వాటికోసమైతే తెలంగాణ

**అవసరం లేదు.**

కేసీఆర్ చెప్పే నీళ్లు, నిధులు, నియామకాలు అనేది బీఆర్ఎస్ పొలిటికల్ పార్టీ ఎజెండా. ప్రజలెప్పుడూ నీళ్లు, నిధులు, నియామకాల గురించి ఆలోచన చేయలె.




ఇవీ టీపీసీసీ చీఫ్ రేవంత్ వ్యాఖ్యలు

## సమైక్య రాష్ట్రమే బాగుండేది: రేవంత్

### వలస పాలకులు నీళ్లు ఇచ్చిండ్రు.. నిధులు ఇచ్చిండ్రు.. ఉద్యోగాలిచ్చిండ్రు

### అది ఉద్యమ నినాదం కాదు.. బీఆర్ఎస్ పార్టీ నినాదం.. టీపీసీసీ చీఫ్ రేవంత్ వాచాలత

- అమరవీరుల త్యాగాలు అవహేళన
- తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన మూడున్నర కోట్ల ప్రజలకు అవమానం
- ఇది ప్రత్యేక తెలంగాణకు చీకటిరోజు..
- వలసపాలకుల గొంతుకగా రేవంత్
- మొన్న ఏర్పాటు టెక్నికల్‌గా తప్పని నేడు రాష్ట్రమే వద్దంటున్న కాంగ్రెస్ నేత

ఇవాళ దీపావళి.. ప్రపంచం చీకటి నుంచి వెలుగులోకి వచ్చిన రోజు ఇది. ప్రజలను అష్టకష్టాల పాలుచేసిన నరకుడి నుంచి విముక్తి కలిగిన రోజు. యాదృచ్ఛికమో మరొకటో తెల్వదుగాని సరిగ్గా నరక చతుర్దశి రోజే చీకటి మాటొకటి వినబడింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ నినాదం.. అసలు జనని నాదమే కాదని, అదొక రాజకీయ స్లోగన్ అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతికంగా తెలంగాణ ఇవ్వాల్సిన అవసరమే లేకుండె అని నిన్నటిదాకా మాట్లాడిన రేవంత్ నేడు మరొక అడుగు ముందుకేసి అసలురంగు బయటపెట్టుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలన్నింటినీ సమైక్యపాలకులు సవ్యంగానే ఇచ్చారని, వాటికోసమే అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే అక్కర్లేదని ఆయన వ్యాఖ్యానించారు.

24 గంటల కరెంటు అక్కర్లేదు.. రైతుబంధు అక్కర్లేదు.. ధరణి అక్కర్లేదు.. ఆ కాంగ్రెస్ మాటలకు పరాకాష్ఠలాంటి కొనసాగింపు 'తెలంగాణ రాష్ట్రం అక్కర్లేదు'. మనిషి తెలంగాణవాడే కావచ్చు, కానీ మాట మాత్రం మనదికాదు. పలికిస్తున్నది వేరేదో ఉన్నది. 60 ఏండ్ల చీకటిని పోగొట్టుకున్నామని సంబురపడే లోపే మరో అంధకారం కమ్ముకుంటానంటున్నది.

మరి దీపావళితో ఆ చీకటిని అంతం చేయడానికి మనం సిద్ధంగా ఉన్నామా? నవంబర్ 30న తెలంగాణకు అసలైన దీపావళిని అందిద్దామా? › 2

## నరకాసురులతో జాగ్రత్త!



- ప్రగతికి అడుగడుగునా అడ్డుపడతారు
- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి
- రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు › 2

## నా తల్లి(తెలంగాణ)ని రేవంత్‌రెడ్డి కొనాలని చూసిండు

500 కోట్లు ఇచ్చినా అమ్ముబోనని చెప్పిన నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ › 2

తెలంగాణను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి

## కరెంట్ 3 గంటలే చాలు

- రేవంత్ నోట మళ్లీ 3 గంటల కరెంట్ మాట
- 24 గంటల కరెంట్‌పై మరోసారి విషం
- మొన్న అమెరికాలో ఇప్పుడు టీవీ చర్చలో
- నాడు అలా అనలేదని బుకాయించిన కాంగ్రెస్
- మరి నేటి రేవంత్ మాటపై ఏం చెప్తుంది?
- రేవంత్‌రెడ్డిపై భగ్గుమన్న తెలంగాణ రైతాంగం

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): 'ఎకరం భూమి నీళ్లు పారేందుకు గంట సమయం సరిపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 58 లక్షల కమతాల్లో 95% చిన్న సన్నకారు రైతులవే. వీళ్లంతా ఎకరం, రెండెకరాలు, మూడెకరాల లోపు భూమి ఉన్నవాళ్లే. అంటే మూడు నాలుగు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుంది'. ఇదీ అప్పుడు అమెరికాలో, ఇప్పుడు ఓ టీవీ చానల్‌లో కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి › 2వ పేజీలో

## కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా?



- కాంగ్రెస్ అంటే కరెంటు కోతలు.. బీఆర్ఎస్ అంటే పంటల కోతలు › II
- రైతును రాజు చేసిందే సీఎం కేసీఆర్
- కాంగ్రెస్ డిక్లరేషన్లు చిత్తు కాగితాలు
- రేవంత్ క్షమాపణ చెప్పాలి: కేటీఆర్



› 11


## విలక్షణ నటుడు చంద్రమోహన్ కన్నుమూత

- దవాఖానలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం

## కుట్ర మొదలైందా?

### రాష్ట్ర పరిశ్రమలపై కర్ణాటక కాంగ్రెస్ డేగకన్ను?





- బెంగళూరు శివారుల్లో 'నాలెడ్జ్ సిటీ' ప్రతిపాదనలు
- 2 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు హడావుడి ప్రకటన
- ప్రైవేట్ కంపెనీలు, పరిశ్రమలను రప్పిస్తామంటూ హామీ › 5
- ఫాక్స్‌కాన్‌కు డీకే లేఖ రాసిన సమయంలోనే 'సిటీ' లీకులు
- హైదరాబాద్‌లోని కంపెనీలను తరలించడానికేనా ఈ కుట్ర?

ఏండ్లకేండ్లూ కష్టపడితే తప్ప కొత్త సిటీకి సంబంధించిన బ్లూప్రింట్ సిద్ధంకాదు. కానీ కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి న్యూ సిటీ బ్లూప్రింట్‌ను సిద్ధంచేయడం నెల రోజుల పని. అది కూడా.. ఫాక్స్‌కాన్‌ను బెంగళూరుకు తరలించాలంటూ ఆ కంపెనీ సీఈవోకు డీకే శివకుమార్ లేఖ రాసిన సమయంలోనే కొత్త సిటీకి సంబంధించిన ఈ బ్లూప్రింట్‌ను ప్రభుత్వం హడావుడిగా సిద్ధం చేసింది.

*ఇది చాలదా..! హైదరాబాద్ కంపెనీలను బెంగళూరుకు తరలించడానికి కర్ణాటక కాంగ్రెస్ ఏ స్థాయిలో కుట్రలకు తెగబడుతున్నదో అర్థంచేసుకోవడానికి!! దీన్ని చూస్తే అర్థమైపోవడం లేదా? పచ్చని రాష్ట్రంపై హస్తం విషపు పంజా విసరబోతున్నదని!!!*

## ఎమ్మెల్యే గువ్వలపై రాళ్లదాడి

- కాంగ్రెస్ అభ్యర్థి గూండాగిరి › 10
- అచ్చంపేటలో అర్ధరాత్రి ఉద్రిక్తత


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 per dozen | 99 | 175 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 121 | 200 |

Conditions Apply.

Issued in the interest of consumers


• ఎస్సీ వర్గీకరణపై కమిటీ: మోదీ

## పదేండ్లకు యాదొచ్చిందా?

**బీజేపీ ఎన్నికల ఎత్తుగడ.. దళితుల్ని మళ్లీ మోసం చేసే యత్నం**

- 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని 2014లోనే మ్యానిఫెస్టోలో ప్రకటన
- 3,455 రోజుల తరువాత నేడు కమిటీ అంటూ మరోసారి వంచన
- వర్గీకరణపై కాలయాపనకు పన్నాగం
- మాదిగ విశ్వరూప సభలోనే వర్గీకరణ ప్రకటన వస్తుందని మాదిగల ఆశాభావం
- ఎప్పటిలాగే ఆశలపై ప్రధాని మోదీ నీళ్లు
- ఇదేమి పద్ధతని మాదిగనేతల మండిపాటు
- ఎన్నికల్లో లబ్ధికోసమే ప్లాన్ అని ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్11 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణపై ప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రకటన కొండంత రాగం తీసి అదేదో పాట పాడినట్టుగా ఉన్నది. మాదిగలు, మాదిగ ఉపకులాలను ప్రధాని మరోసారి మోసం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన మాదిగ విశ్వరూప సభలో తియ్యటి మాటలతో › 2వ పేజీలో

## గిరిజన బంధు.. పోడు పట్టాలు

- ప్రతి గిరిజన పంచాయతీలో సేవాలాల్, కుమ్రంభీం భవనాలు
- 'మా తండాలో మా రాజ్యం' పోరాటంలో నేనూ పాల్గొన్నా
- ఎన్ని ఉద్యమాలు చేసినా తండాలను పంచాయతీలు చేయలేదు
- 3,142 తండాలు, గూడేలను పంచాయతీలుగా చేసింది కేసీఆరే
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మన నీళ్లు కర్ణాటకకు.. కంపెనీలు బెంగళూరుకు
- బీఆర్ఎస్ గిరిజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్

హైదరాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): దళితబంధులాగే గిరిజనులకు గిరిజన బంధు ఇస్తామని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 4.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిచ్చామని, మిగిలిన భూములకు కూడా పోడు పట్టాలిస్తామని › 5వ పేజీలో